

# అనుభవగీత

**– బొల్లిముంత శివరామకృష్ణ**

### ఈ కథ ఎందుకు?

మధ్యతరగతి కుటుంబాల్లో అమ్మమ్మలు, నాయనమ్మలు వుంటారు. వారిని అంటి పెట్టుకుని మూఢనమ్మకాలు వుంటాయి. అయితే ఆ కుటుంబాల్లోనే మారుతున్న పరిస్థితులని గమనించే అభ్యుదయ వాదులూ వుంటారు. కాలాన్ని బట్టి మార్పుని ఆహ్వానించే వీరు విజయం సాధిస్తే ఆ కుటుంబంలో ఆనందం వెల్లి విరిసినట్లే. ఒక ప్రక్క నిన్నటి తరానికి ప్రతినిధి అయిన అమ్మమ్మ స్వభావాన్ని ఆవిష్కరిస్తూనే, కాలాన్ని బట్టి మనుష్యులు మారాలని అంతర్లీనంగా సందేశం వినిపించిన బొల్లిముంత శివరామకృష్ణగారి కథే - **అనుభవ గీత**.

అమ్మమ్మకి అరవఝ్యేళ్ళు; అమ్మమ్మకి ఆరోయేట పెళ్ళయిందట, తర్వాత పదేళ్ళకి కాపురానికి వెళ్ళిందట. ఆ తర్వాత పదహారేళ్ళల్లో పది మంది పిల్లల్ని కన్నదట. ఊరూ, నాడూ అంతా అమ్మమ్మని సంతానవతి యని తెగ పొగిడేశారట. అత్తవారిళ్ళకు పోయే ఆడ పిల్లలకి అమ్మమ్మనే ఎదురు వుంచారట. అమ్మమ్మచేతే పసుపు కుంకుమ పెట్టించారట. పుట్టిన పిల్లలకి అమ్మమ్మచేతే వురుడు పోయించారట. పుట్టని వాళ్ళకి అమ్మమ్మచేతే తీర్థం యిప్పించారట. అమ్మమ్మ పుణ్యమా అంటూ ఆ వూరికొచ్చిన కోడళ్ళు, ఆ ఊరినుంచి పోయిన కూతుళ్లూ, అంతా తేగల పాతరలా పిల్లల్నిగని అమ్మమ్మపేరు నిలబెట్టారట. యీ గతకాలపు ఘనకీర్తిని అమ్మమ్మ చెప్పుకుంటుంది.

తాతయ్య అదే చెపుతాడు. అమ్మమ్మకన్న పదిమంది పిల్లల్ని పెంచి పెళ్ళిళ్ళుచేసి తాతయ్య కున్న పదహారెకరాల పొలమూ మొదట్లో తాకట్టు కింద పడిపోయి వడ్డీ అసలు కలిసి ఆఖరుకు హరించుకు పోయిందట.

అమ్మమ్మ మొదటి మూడు కాన్పులవరకూ మినప కుడుములా బాగానే వుందట. నాలుగో కానుపునుంచి పాలు లేవు. ఆవును కొన్నాడట. అయిదవ కాన్పునుంచి అమ్మమ్మ మందులు మరిగిందట. ఆరవ కాన్పు నుంచీ ఆసుపత్రిపాలయిందట. అక్కడనుంచి ఆవును మేపలేక పాలు తీసి అమ్మమ్మ పని చేయలేదని పని మనుమల్ని పెట్టి ఆదాయాని మించిన అపు

లయ్యాయట. ఆస్తి ఎలాగూ హరించుకు పోతుందని, పిల్లలకి ఆధార ముండదనీ ఉద్యోగాలన్నా చేసుకుని పొట్ట పోసుకుంటారనీ చదివించి, వుద్యోగాలు సంపాదించి పెళ్ళిళ్లు చేసి హమ్మయ్య అనుకునేసరికి అనటానికి తాతయ్య మిగిలాడట. మళ్ళా వాళ్ళ పిల్లలకు చదువులు వస్తున్నాయేగాని, వుద్యోగాలు రావటం లేదట. చాలీ చాలని సంపాదనలు, తిండి, గుడ్డలు, ధరలు పెరగటం అస్తవ్యస్తమైపోయి మామయ్యలు తాతయ్యనీ, అమ్మమ్మనీ చూడటం తగ్గించారు.

అమ్మమ్మ యిప్పుడు అచ్చగా కూతుళ్ళ యిళ్ళల్లోనే మకాం. కొడుకులకు పెళ్ళాలు బెల్లాలు, తల్లి విషమూ అయి తగిలేశారని రోజుకి ఒక సారైనా సాధిస్తూ వుంటుంది.

తాతయ్య యాయవారం ఎత్తుకుంటున్నాడు. "కొడుకులకి వాళ్ళ సంసారాలే వాళ్ళకు తలబరువై చేతికి నోటికి అందక చికాకు పడుతుంటిరి. ఇంకా మమ్మల్నేం పోషిస్తారూ. యిదంతా మీ అమ్మమ్మ ఘనకార్యమే నాయనా'' అంటాడు.

అమ్మకి అమ్మమ్మంటే జాలి ఎక్కువ, ప్రేమ ఎక్కువ, భక్తి ఎక్కువ. అమ్మమ్మకి ఆడపిల్లలంటే ప్రేమ ఎక్కువ. తన కూతుళ్ళన్నా మహా ప్రేమగా వుంటుంది. అన్నయ్యంటాడు. ''ఆడవాళ్ళంటే పిల్లల్ని కనే యంత్రాలు, అమ్మమ్మ ఆ యంత్రాలకి డ్రైవరు, అందుకని అమ్మమ్మకంత ప్రేమ'' అంటాడు.

అమ్మమ్మకి అన్నయ్యంటే తగనిమంట. వాడికి పదహారేళ్ళొచ్చి నప్పట్నించీ ''నాయనా నీ పెళ్ళిచేసి చస్తానురా'' అని తెగ మొత్తుకున్నా వాడు ఇరవై ఐదేళ్ళదాకా పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళయ్యాక ఒకే ఒక్క పిల్లని కనరాయని మనమల్నెత్తి మోక్షానికి పోతానంటే అదీ ఒప్పుకోలేదు. పైగా పిల్లలు వెంటనే పుట్టకుండా ఏవేవో మందులు మాకులూ చేస్తున్నారట. అమ్మమ్మ విజ్ఞప్తులు అన్నాయి దగ్గర పని చెయ్యలేదనీ, వదినని పట్టుకుంది. ''కడుపున ఒక్క నలుసైనా కలక్కపోతే ఎలాగే'' అని గొడ్రాలివన్నది. ప్రొద్దున్నే నీ ముఖం ఎవరు చూస్తారే అన్నది. యింకా చాలా చాలా శాపనార్థాలు పెట్టింది.

వదిన తక్కువదేంకాదు. ''నువ్వు చచ్చి మోక్షానికి పోతావని, నీలాగే మేం పదిమందినికని, బ్రతికుండగానే నరకంలో పడలేం'' అన్నదట.

అమ్మమ్మ యిదే చెప్పుకుంటూ తిరుగుతూ ''దాని మాట వినకండమ్మా...దాని సహవాసానికి పోకండమ్మా మిమ్మల్నందర్నీ తనలాగే పిల్లా పీచు లేకుండా గొడ్రాళ్ళని జేస్తుంద''ని, గీతోపన్యాసాలు జేస్తూంది.

అక్కాయంటె అమ్మమ్మకి ప్రాణం. అక్కాయికూడా అమ్మలాంటిదే. అమ్మమ్మంటే భక్తెక్కువ. ఆ పెద్ద వెధవ ఎలాగూ విన్నాడు కాదు. నువ్వన్నా తొందరగా పెళ్ళి చేసుకోవే అంటే అక్కాయి ఒప్పేసుకుంది. అమ్మమ్మ ఏదో జబ్బుచేసి మంచమెక్కి "నా మనమరాలు పెళ్ళి చూడకుండానే చస్తానో యేమోనే'' అని యేడుస్తుంటే, అమ్మ నాన్నని ఏడిపించటం మొదలు పెట్టింది. నాన్న ఆ ఏడుపులు వినలేక కులమింటి కోతిబావని యిల్లరికం తెచ్చాడు. అక్కాయి అమ్మమ్మ చస్తుందేమోనని ఒప్పేసుకుంది. పెళ్ళయిపోయింది. అమ్మమ్మ చావలేదు సరికదా దిబ్బరొట్టిలాగ బలిసి, కూర్చుంది.

అక్కాయికి చినబావే రావాలని ఆశీర్వదించింది అమ్మమ్మ. అక్కాయికి యీలోపు కాన్పురాగానే అన్నాయి చెప్పాడు ఆపరేషన్ చేయించుకో అమ్మాయ్ అని. అమ్మా అమ్మమ్మ పడనిచ్చారు కారు. బావకు చెప్పి చూశాడు. "ముగ్గురూ ఆడపిల్లలేగా, మగపిల్లవాణ్ణి పుట్టనియ్'' అన్నాడు. మగవాడు పుడితే ఒక్కడేగా అన్నాడు. అయినా యిదేం పాపం. భగవంతుడు పిల్లల్నిస్తుంటే వద్దంటామా? ఆ పుట్టేవాడు యే మంత్రి అవుతాడో ఏ టాగూర్ అవుతాడో అన్నాడు బావగారు. "కాదు పక్కీ దరిద్రుడవుతాడు. బలహీనంగా పుట్టి రోగిష్ఠి అవుతాడు. అర్థాయిషువా డవుతాడు.'' అని తిట్టేసి పోయాడు అన్నాయి.

ఒక్కొక్క కానుపుకీ దిగనాసిపోతూ అక్కాయి అందం కాస్తా అధ్వాన్నమయిపోయి, కళ్ళు పీక్కుపోయి, జుట్టు రాలిపోయింది. ఎముకలకి చర్మం అతికించి నట్టయింది. కళ్లకి అక్కాయి దయ్యంలా కనిపించింది.

పాలులేక పిల్లల యేడుపు. పాలడబ్బాలు తేలేక నాన్న యేడుపు, బావ దూరమైపోతున్నాడని అక్కాయి ఏడుపు. ఇవన్నీ చూడలేక యిల్లే యేడుపుగొట్టు దయింది. ''ఎందుకురా ఏడుస్తారు, నారుపోసినవాడు నీరు పొయ్యడా'' అన్నాది అమ్మమ్మ. నీరుకాదు. నిప్పులుకాదు, బూడిద పోశాడు.

### వచ్చే ఉగాదికి, ఉగాది పచ్చడి ఇలా చేసి చూడండి!

ఉగాది పచ్చడి మీద చాలా జోకులు, కార్టూన్లు వచ్చాయి. బహుశ రొటీన్‌గా ఉగాది పచ్చడి ఒకే విధంగా చేసుకోవడం వల్ల ఆ 'బోర్' నుంచి జనించిన కార్టూన్లు అయి ఉండవచ్చునవి. దానికే కాస్త డెకరేషన్ జోడిస్తే - ఓహ్...అందరి మన్ననే కాక మొదట బహుమతి పొందవచ్చునని నిరూపించారు, బళ్ళారి మహిళా సంఘం నిర్వహించిన పోటీలో సుధాశాంతమూర్తి. ఈవిడ ఉగాది పచ్చడికి చేసిన డెకొరేషన్ అమోఘం. నేలమీద లాన్‌లాగా గడ్డివరచి, దానిమీద అలంకరించిన చిన్న బండివుంచి, దానిలో వేపపూత, మామిడి కాయలు, అరటి పళ్ళు మొదలైనవి ఉంచి, ఒక గిన్నెలో ఉగాది పచ్చడి వీటి మీద అమర్చారు. అంతే, ఉగాది పచ్చడి అందరికీ నోరూరించింది.

ఈ పోటీలో రెండో బహుమతి జయశ్రీ కుమార్‌కు లభించింది. ఈవిడ ఒక ట్రేలో మైదాపేస్ట్ పూసి, చెట్టు మొదలుకుగాను, ఎండు ఖర్జూరం ముక్కలు అతికించి, కొమ్మలు, రెమ్మలు వేప్పువ్వు అతికించి ట్రేలో మిగిలిన స్థలంలో గసగసాలు, మామిడి కాయలు, బాదం, జీడిపప్పులు మొదలైనవి అతికి మధ్యలో ఉగాది పచ్చడి గిన్నె ఉంచారు.

ఎమ్.కె

చివరి పిల్ల కడుపున పడగానే "యికనేను బ్రతుకనో" అని ఏడవడం మొదలు పెట్టింది అక్కాయి. అన్నాయి ఎబార్షన్ చేయిస్తానన్నాడు. ''భ్రూణహత్య చేస్తావటరా'' అన్నది అమ్మమ్మ. ''ఈ పాపం మా వంశానికి చుట్టుకుంటుంది'' అన్నాడు బావగారు. ''కాదు నా చెల్లెలు హత్య యిది. మీ పిల్లలు రేపు మాకు చుట్టుకుంటారు'' అన్నాడు అన్నాయి.

''అమ్మో...అమ్మో...పాపాత్ముడు'' అని గుండెలు బాదుకున్నారు. ఆరోపిల్లని కని అక్కాయి చని పోయింది. అరవైలో సగం ఏళ్ళు అయినా రాకుండానే అక్కాయి చచ్చిపోయింది. ఆరుగురు పిల్లల్ని కని అమ్మలేని వాళ్ళనిచేసిపోయింది... అబ్బలేని వాళ్ళనుకూడా చేసిబావగారు ఎటో వెళ్ళి పోయారు.

ఈ కథ సేకరణ:

బొల్లిముంత శివరామకృష్ణ కథలు, ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్ - 4-1-435 బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ - 500 001 31 కథలు గల ఈ సంపుటి వెల రూ. 16/-

గర్భంతో ఉన్న యే స్త్రీని చూచినా నాకు అక్కాయి జ్ఞాపకం వస్తోంది. బ్రతికుండగానే దూరమైన అక్కాయి భర్త జ్ఞాపకం వస్తాడు. దిక్కుమాలిన పిల్లలు జ్ఞాపకం వస్తారు. ఒకనాడు పిల్లలతో వేగలేక నాన్నగారన్నారు ''కూలి నాలి చేసుకునే వాళ్ళకయితే... సంతానం సగం బలం కాని మనకి తలబరువు'' అన్నాడు.

వాళ్ళకి మాత్రం జనాభాకి చాలిన పను లెక్కడున్నాయి, సగం రోజులు, రోజులో సగం పూటలూ వస్తే గదా.

అక్కాయిగారి పెద్దమ్మాయి పెళ్ళీడుకొచ్చింది. అమ్మమ్మ అప్పుడే దానికీ నాకు పెళ్ళి చేస్తానని కూర్చున్నది. నాకు అమ్మమ్మంటే కోపం. పెళ్ళంటే భయం.

"నీవు చేసుకోకపోతే యింకెవరు చేసుకుంటారు. యింకా యిద్దరు ఆడపిల్లలున్నారాయే'' అన్నది అమ్మ.

"చచ్చిపోయిన అక్కకి ఆమాత్రం సాయం చెయ్యకపోతే ఎలా నాయనా'' అన్నాడు నాన్నగారు.

అన్నీ నిజమే...కాని నాకు, పెళ్ళంటే భయం. పిల్లలంటే భయం. చిక్కి శల్యమైపోయిన అక్క... పుల్లల్లాంటి కాళ్ళు చేతులు, బానల్లాంటి పొట్టలతో వున్న పిల్లలూ కళ్ళ ముందు కనిపిస్తుంటారు. పత్రికల్లో నిమిషానికి యింతగా పెరిగిపోతున్న ప్రపంచ జనాభా అన్ని పత్రికల వార్తలు వినిపిస్తుంటాయి.

చివరకు అన్నాయి కూడా పెళ్ళి చేసుకోమనే అన్నాడు. ''పెళ్ళంటే భయమెందుకురా...పిల్లల విషయంలో జాగ్రత్తగా వుండాలిగాని" అన్నాడు. నేనింకా ఆలోచిస్తూనే వున్నాను.

"ఇది మన ఒక్కయింటి సమస్యే కాదురా... దేశానికి, ప్రపంచానికీ సమస్య. కుటుంబాన్ని ప్లాను ప్రకారం ఇద్దరూ ముగ్గురు పిల్లలకే పరిమితం చెయ్యకపోతే యీ పంటలు చాలవు... తిండి చాలదు. భూభాగంలో ప్రతి అంగుళం పండించాలి. ఉత్పత్తిని కొందరికి సమముగా పంచాలి, అయినా యిప్పుడు పెరిగే పద్ధతిలో నేను బాగా పెరుగుతూవుంటే అప్పుడూ అంతే...

"రష్యాలాంటి దేశాల్లో సముద్రంలో పండించవచ్చేమో పరిశోధిస్తున్నారు. అలాంటివేమైనా ఫలించేదాకా కుటుంబాలన్నీ పరిమితం చెయ్యక తప్పదు. పిల్లల్ని గని ప్రపంచం నింపితే పరిశోధనలకు కూడా చోటుండదు.''

"అప్పుడుకూడా పరిమిత కుటుంబమే మంచిది. తల్లి దండ్రులు పిల్లపాపలూ ఆరోగ్యంగా ఉంటారు. చీకు చింతలు తగ్గి బిడ్డలని చక్కగా పెంచుతారు. మొత్తం జాతే ఘనంగా తయారవుతుంది.''

''ఇప్పుడు నాకు యిద్దరు పిల్లలు. ఆడవాళ్ళు, మగవాళ్ళు అన్న చింత లేదు. ఎవరైనా పిల్లలే...యిక పుట్టరు. నన్ను ఆదర్శంగా పెట్టుకుంటేసరి" అన్నాడు

''నేనా అక్కాయిని మనస్సులో పెట్టుకున్నానన్నాయ్. ఏ స్త్రీకి అక్కాయికి, అక్కాయి పిల్లలకీ వచ్చిన దుర్దశ రాకూడదనుకుంటున్నాను. అందుకోసమే జీవితమంతా కృషి చేయాలనుకుంటున్నాను.''

"పిచ్చి తమ్ముడూ, పెళ్ళి చేసుకునే ఆలోచన చెయ్య వచ్చురా- అమ్మమ్మలాంటి మూఢులూ, మూఢ నమ్మకాలూ వున్నా... జీవితం ఊరుకోదు...అనుభవాలు ముందుకు తీసుకుపోతాయి. పెద్ద పెద్ద షావుకార్లే, ఆస్తిలో బాగాలవుతాయి, పిల్లలకి ఆస్తి తగ్గుతుందని ఆపరేషన్లు చేయించుకుంటున్నారు. ఇక మధ్యతరగతి వాళ్ళు వూరుకుంటారా, కాలాన్ని బట్టే మనసులూ, మమతలూనూ?'' అన్నాడు అన్నయ్య.